


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



ఆదివారం 2 మార్చి 2025 5 పేజీలు


# ముదిరిన ఎండలు

## -పెరుగుతున్న నీటి తిప్పలు

## -తగ్గుతున్న భూగర్భజలాలు





సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి

రోజు రోజుకు భానుడు ప్రతాపం పెరుగుతోంది. ఈ సారి వేసవి ఇంకా ప్రారంభం కాక ముందే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ సారి ఫిబ్రవరి మాసంలోనే ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉదయం ఏడు దాటిందంటే భానుడు భగ భగమంటూ నిప్పుల మంటలుగా ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

## 'సదరం' దరఖాస్తుదారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకుని, వైకల్య నిర్ధారణ కోసం హాజరయ్యే వారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవలే కొత్తగా యూనిక్ డిజెబిలిటీ ఐ.డీ (యూడీఐడీ) పోర్టల్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యల గురించి శనివారం సెర్ప్ సీ.ఈ.ఓ దివ్య దేవరాజన్ కలెక్టర్లు, డీఆర్డీఓలు, డిడబ్ల్యూఓలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు.బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆయన ఛాంబర్ నుండి వీ.సీలో పాల్గొన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై, సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుండి యు.డీ.ఐ.డీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకునేలా చూడాలన్నారు. ఆన్లైన్ లో నేరుగా కానీ, మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న వారికి సంక్షిప్త సందేశం (ఎస్.ఎం.ఎస్) ద్వారా సదరం క్యాంపునకు ఎప్పుడు హాజరు కావాలనే సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుందన్నారు. అయితే ఆన్లైన్లో దరఖాస్తు



## ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు.

## భార్యను హత్య చేసి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ భర్త

సూర్య కామారెడ్డి ప్రతినిధి,



నడిరోడ్డుపై భార్య గొంతు కోసి హత్య చేశాడు ఓ భర్త. అనంతరం తానూ కడుపులో పొడుచుకున్నాడు.ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో శనివారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం.. పట్టణంలోని ఆర్బీ నగర్కు చెందిన నర్సింలు, మహేశ్వరి భార్యాభర్తలు.

# ముదిరిన ఎండలు...

**(మొదటి పేజీ తరువాయి)**
మరో పక్క రోజు రోజుకు తీవ్రమైన తాగునీటి సమస్య ఏర్పడుతుంది. పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా భూ గర్భజలాలు అడుగంటిపోతున్నాయి. దీంతో తాగునీటికి ఈ సారి తిప్పలు తప్పకుండా పరిస్థితులు మారాయి. కామారెడ్డి పట్టణంలో ఎండల ప్రభావం ఎక్కువగానే ఉంది. ప్రజలంతా ఇళ్లలో ఎండ వేడిమికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ సంవత్సరం వేసవి ఆరంభంలోనే ఎండలు విపరీతమయ్యాయి. దీంతో కరెంటు ఉత్పత్తి కూడా పెరిగింది. కామారెడ్డి పట్టణంతో పాటు పల్లెల్లోనూ నీటి సమస్య అధికమైంది. ఇప్పటికే ఆయా గ్రామాల్లో వ్యవసాయ బోరుబావులు వట్టిపోయాయి. భూగర్భజలాలు కూడా తగ్గ ముఖం పట్టడంతో ఆందోళన మొదలైంది. ఎండలు ఇలాగే ఉంటే నీటి తిప్పలు తప్పేలా లేవు. ఇప్పటికే గ్రామాల్లో నీటి కొరత స్పష్టంగా కన్పిస్తుంది. పెరిగిన భానుడి ప్రతాపానికి ప్రజలు ఇప్పటికే జాగ్రత్త చర్యలు పాటిస్తున్నారు. అయినప్పటికీ మరో మూడు నెలల వేసవి కాలం ఉంది. ఇంకా రాబోయే రోజుల్లో ఎండలు మరెంత మండను న్నాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగలంతా ఉక్కపోతతో పట్టణ ప్రజలు సతమతమవుతున్నారు. పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# 'సదరం' దరఖాస్తుదారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)**
చేసే సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ మేరకు మీ సేవ ఆపరేటర్లకు శిక్షణ అందించాలని సూచించారు. ఇప్పటి వరకు ఐదు రకాల కేటగిరీల వారికే మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని, కొత్తగా రూపొందించిన యూడీఐడీ పోర్టల్ లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వివరించారు. తలసేమియా, ఆటిజం, యాసిడ్ బాధితులు, న్యూరో సంబంధిత బాధితులు కూడా సదరం కోసం యూడీఐడీ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ జరిగిన మీదట, సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపేణా పోస్టల్ శాఖ ద్వారా ఇంటి చిరునామాకు పంపిస్తారని అన్నారు. చేయూత పెన్షన్లతో పాటు ఇతర అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల లబ్ది కోసం సదరం స్మార్ట్ కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా సదరం సర్టిఫికెట్ ను ఎప్పుడైనా డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా, వైకల్య నిర్ధారణ కోసం శిబిరాలకు వచ్చే దరఖాస్తుదారులకు తాగునీరు, టాయిలెట్స్, కూర్చునేందుకు కుర్చీలు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 38 కేంద్రాలలో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 8743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9726 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సూపరింటెండెంట్ రూంలో సీసీ టీవీ ఏర్పాటుచేయాలని తెలిపారు. ఏరోజు కారోజు ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి బందో బస్తుతో తీసుకరావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటీ లు ప్రక్క మండలం నుండి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖా ధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

# బార్యను హత్య చేసి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ భర్త

**(మొదటి పేజీ తరువాయి)**
నర్సింలు చౌరస్తాలో గల సులబ్ కాంప్లెక్స్లో పని చేస్తున్నాడు. భార్యాభర్తల మధ్య తరచూ డబ్బుల గురించి వివాదం నడుస్తున్నట్టుగా తెలుస్తోంది. డబ్బుల విషయమై నర్సింలు శనివారం చౌరస్తా వద్ద మహేశ్వరితో గొడవ పడ్డాడు. అనంతరం వెంట తెచ్చుకున్న చాకుతో మహేశ్వరి గొంతు కోశాడు. ఆపై తానూ కడుపులో పొడుచుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు వెంటనే నర్సింలును ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ తీసుకెళ్లారు. ఏఎస్పీ చైతన్య రెడ్డి, సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కుటుంబ కలహాలతో హత్య చేసినట్లుగా ప్రాథమిక విచారణలో తెలిసిందని సీఐ తెలిపారు.

# సాలుర పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ





చేశారు. ఇన్ పేషంట్ వార్డును సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను గమనించారు. రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఇటీవలి కాలంలో పీ.హెచ్.సీ ని సందర్శించారా అని ఆరా తీశారు. సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కాగా, శిథిల దశకు చేరుకున్న పీ.హెచ్.సీ పాత భవనాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి, కొత్త భవనం మంజూరీ వివరాల గురించి ఆరా తీశారు. వైద్య సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ తదతరులు ఉన్నారు.

## వేసవిలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య- బిక్కనూర్**



ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమైన నందున నర్సరీలలో, పల్లె ప్రకృతి వనాలలో, రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీరు పట్టాలని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చెప్పారు. శనివారం ఉదయం మండల కేంద్రం శివారులో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని, గ్రామ నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా స్వయంగా మొక్కలకు కలెక్టర్ నీరు పట్టారు. అనంతరం పట్టణంలో పారిశుద్ధ పనులను పరిశీలించారు. తడి పొడి చెత్తను ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించాలని, జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న దాబా యజమానులు చెత్తను రోడ్లపై వేయకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, అధికారులు సిబ్బంది ఉన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని హైదరాబాద్ రోడ్, నిజాంసాగర్ రోడ్ ప్రాంతాలలో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలో నిరంతర పారిశుధ్య పనులు నిర్వహించాలని, మురికి కాల్వలలో ఉన్న చెత్తను తొలగించాలని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలు, చెట్లకు ప్రతీ రోజూ నీటిని పోయాలని తెలిపారు. అక్కడే ఉన్న పబ్లిక్ టాయిలెట్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు వాకర్స్ కలెక్టర్ను కలిసి హౌసింగ్ బోర్డు కాలనీని సందర్శించాలని, మొక్కలకు అవసరమైన నీటి



సరఫరాకు బోర్ ను మరమ్మతు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి జాతర మహోత్సవం

**సూర్య రెంజల్**



మండలంలోని వీరన్న గుట్ట వీరభద్ర స్వామి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని వీరభద్ర స్వామికి అభిషేకాలు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. మహాశివరాత్రి ముగిసిన మూడు రోజుల తర్వాత నుండి రెంజల్ గ్రామం నుండి వీరభద్ర స్వామిని ఊరేగింపుగా తీసుకువచ్చి అగ్నిగుండం, అభిషేకాలు, అన్నదానం నిర్వహిస్తారు. వీరభద్ర స్వామిని గుట్ట మీద నుండి ఊరేగింపు తీసుకువచ్చి రథోత్సవంలో ఊరేగింపు చేపడతారు. ఈ జాతర మహోత్సవ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు, భక్తులు, యువతీ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న రోగ నిర్ధారణ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బిపి, షుగర్, క్యాన్సర్ తదితర వ్యాధుల నిర్ధారణ వైద్య పరీక్షలు మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా మండల వైద్యురాలు దివ్య మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో కొనసాగుతున్న రోగ నిర్ధారణ కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ఆరోగ్య సిబ్బందికి సహకరించి రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు హేమలత, రేణుక, మాధవి, మంజుల, యాదమ్మ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# ప్రాచీన చరిత్రను వెలికి తీసే సమయం ఆసన్నమైంది

## - మాజీ యుజిసి సభ్యుడు ప్రొఫెసర్ శివరాజ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆర్కే డిగ్రీ & పీజీ కళాశాలలో "నూతన జాతీయ విద్యా విధానం-2020: పరిశోధకులు నిర్వర్తించాల్సిన కర్తవ్యం" అనే అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కామారెడ్డి జిల్లా భారతీయ శిక్షణ మండల్ ప్రముఖ్ పోతన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ శిక్షణ మండల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ యుజిసి సభ్యుడు, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శివరాజ్, భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మధుకర్, ఎస్ ఆర్ కె ప్రిన్సిపల్ దత్తాత్రి, ఆర్కే డిగ్రీ & పీజీ కళాశాల డీన్ నవీన్ పాల్గొన్నారని తెలిపారు.జ్యోతి ప్రజ్వలన, సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ శివరాజ్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం అత్యంత అవసరమైన పాలసీ అని తెలిపారు. కోవిడ్ కారణంగా భారతదేశమంతటా నూతన జాతీయ విద్యా విధానం విస్తరించడానికి ఇబ్బంది లేర్పడ్డాయని, కానీ రానున్న రోజుల్లో ఈ విద్యా విధానాన్ని అన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రాచీన చరిత్రను వెలికి తీసే సమయం ఆసన్నమైందని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా సమూల మైన మార్పుల కొరకు భారతీయ శిక్షణ మండల్ ఆధ్వర్యంలో నూతన పోకడలతో, గతంలో భారతదేశం ప్రపంచానికి అందించిన విషయాలను సమగ్రంగా అధ్యయనం చేస్తుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రొత్త క్రొత్త విధానాలను అలవర్చుకొని, భారతీయ చరిత్రకు తిరిగి పురుడు పోసేందుకు కంకణ బద్ధులై పరిశోధకులుగా మారాలన్నారు. మల్టీ డిసిప్లినరీ ద్వారా విద్యా విధానం, 2047 వికసిత్ భా, లోకల్ ఫర్ లోకల్ కార్యక్రమాలను భారతీయ శిక్షణ మండల్ ప్రతి విద్యా సంస్థల్లో నెలకొల్పుతూ ముందుకు తీసుకెళుతుందన్నారు. అంతకుముందు ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ మధుకర్ మాట్లాడుతూ భారత దేశానికే కాకుండా ప్రపంచానికి సైన్సును సమాజానికి పరిచయం చేసిన మహామహులు ఎంతో మంది ఉన్నారని, అందుకు ఉదాహరణ నిన్నటి జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించిన సివి రామన్ పరిశోధనలే తార్కాణం అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ శిక్షణ మండల్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు డాక్టర్ సతీష్, డాక్టర్ పూర్ణ, డాక్టర్ పోతన్న, తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి దేవరాజ్, స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ రాహుల్ కుమార్, డాక్టర్ సంతోష్ గౌడ్,ఆర్కే డిగ్రీ,పీజీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

**సూర్య ఇందూర్**



ఈ నెల 7నుండి 9 వరకు హైదరాబాద్ జిల్లాలో జరుగనున్న 9 వ రాష్ట్ర స్థాయి మౌంటెన్ బైక్ సైక్లింగ్ పోటీలకు శనివారం నాడు నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బై పాస్ రోడ్‌లో జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అసోసియేషన్ కార్యదర్శి, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కంత్ రావు ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారని మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ సుబేదార్,సూర్య ప్రకాష్,గడ్డం రవి, దుర్గం మల్లేష్,శ్రీధర్ రావు, నరేష్ వ్యాయామ ఉపాధ్యాయులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ఈ జట్టుకు కోచ్‌గా నరేష్ కుమార్,మేనేజర్‌గా గడ్డం రవి వ్యవరిస్తారని జిల్లా ప్రధాన కార్యదర్శి విజకాంత్ రావు తెలిపారు. ఎంపికయినా క్రీడాకారులు,అండర్ 14 బాలికల విభాగం లో రితిక, లాస్య,నెయనా, ప్రగ్యానేత్ర, అండర్ 14 బాలుర విభాగంలో రసీదు,అఖిల్ చారి, ప్రణయ్, అండర్ 16 బాలికల విభాగం లో మేఘన, అని, రిషిత, హర్షిత, శ్రవ్య, అండర్ 16 బాలుర విభాగంలో కార్తికేయ, విజయ్ రాజ్,షేక్ ముబీన్,వెంకటేష్, అఫన్ మహిళ విభాగంలో శిల్ప చౌహాన్, జ్యోతి, పురుషుల విభాగములో గడ్డం రోహిత్, రిషీంద్ర, సాయి తేజ, మురళీధర్ రావు ఎంపికయ్యారు.

## విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని స్థానిక విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో శనివారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రయోగాత్మక విద్యకు విజ్ఞాన్ పాఠశాల ముందు ఉంటుందని,సైన్స్ రంగానికి విద్యార్థుల నూతన ప్రయోగాలు ఎంతో అవసరమన్నారు. అనంతరం ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ మేధో శక్తితో తయారుచేసిన సైన్స్ పరికరాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని, చిన్నప్పటినుండే విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండడం అభినందనీయమన్నారు. మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ప్రయోగాత్మకంగా తయారుచేసిన సైన్స్ పరికరాలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారన్నారు.పాఠశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అందరూ కలిసి 74 ప్రయోగాలను ప్రయోగించడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ సొంత శక్తితో విస్తృతంగా ప్రయోగాలను తయారు చేయడానికి చాలా కష్టపడ్డారని,విద్యార్థులు కష్టపడి ప్రదర్శించిన ప్రయోగాలకు సహకరించినటువంటి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను పట్టణ ప్రముఖులతోపాటు మండల వాసులు తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ప్రోత్సహించిన పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు.




## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**- నందులాల్ సేవలు మరువలేనివి**

**- సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ సుజీత్ కుమార్**

**సూర్య,కామారెడ్డి ప్రతినిధి**



పోస్ట్ మాస్టర్ నందులాల్ సేవలు మరువలేనివని కామారెడ్డి పోస్టల్ డిపార్ట్మెంట్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ అధికారి సుజీత్ కుమార్ అన్నారు.ఆయన శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఉద్యోగి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు.కామారెడ్డి పట్టణ పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన నందులాల్ విది నిర్వహణలో బాధ్యతగా పని చేస్తూ ప్రతి ఉద్యోగికి మనసు నొప్పివ్వకుండ ఉండేవాడన్నారు. సమయ పాలనలో ముందుండే వాడని ఉదయం 8 గంటలకు కార్యాలయానికి వచ్చి సాయంత్రం 8,9 గంటలకు అతని పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లే వాడని ఆయన సేవలను కొనియాడారు.ప్రతి ఉద్యోగి అతనిని ఆదర్శంగ తీసుకోవాలన్నారు.31 సంవత్సరాలు సుదీర్ఘకాలం పోస్టల్ డిపార్ట్ మెంట్ వివిధ హోదాల్లో విధులు నిర్వహించి సేవలందించిన నందులాల్‌ను ఆయన అభినందించారు. విదినిర్వంలో నందులాల్‌కు సహకరించిన అతని బాగస్వామి సరళ కు అతనికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పోస్ట్ మాస్టర్ దేవిసింగ్, ఎస్పియలు రాజేందర్ రెడ్డి, ఉపేందర్,డివోపివి సురేష్, రాజు, ట్రెజరర్ రాజేందర్, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్లు బలరాజ్ గౌడ్, జీలాని, అతని కుటుంబ సభ్యులు సెంట్రల్ ఎక్సైజ్ రిటైర్డ్, సిఐ ఏ రాజన్న, రిటైర్డ్ అసిస్టెంట్ ఆడిట్ అధికారి శారద, రిటైర్డ్ ఎమ్‌ఎం రాజయ్య, రిటైర్డ్ వ్యవసాయ అధికారి శకుంతల, రిటైర్డ్ రైల్వే టీఎక్స్ఆర్ రామచందర్, పోస్టల్ ఉద్యోగి సూర్యనారాయణ, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన బాల్కొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**సూర్య బాల్కొండ**




ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకానికి శ్రీకారం చుట్టింది. బాల్కొండ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా నిన్న శుక్రవారం విహార యాత్రకు వెళ్లారు విహారయాత్రతో విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం లభిస్తుందని విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానం అవసరమని ఎంఈఓ, బట్టు రాజేశ్వర్ అన్నారు జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా ఎక్స్పోజర్ విసిట్‌గా హైదరాబాద్ పట్టణంలోని జూ పార్క్, బిర్లా సైన్స్ మ్యూజియం, బిర్లా నక్షత్రశాల,బిర్లా మందిర్, ఇతర ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సు పెంపొందించడానికి విజ్ఞాన విహార యాత్రలు విద్యార్థులకు అవసరమన్నారు. ఈ విహారయాత్రలకు పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు విద్యార్థులు వెళ్లారు.

## అనీమియాగ్రస్తునికి ఓ నెగిటివ్ రక్తం అందజేత

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న నర్సింగరావు (78) ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలును సంప్రదించడంతో భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 25 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్‌లు మాట్లాడుతూ ప్రపంచంలో డబ్బుతో కొనలేనిది,డబ్బుతో పొందలేనిది కేవలం రక్తం మాత్ర మేనని, ఎంత డబ్బు ఉన్నా సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానానికి ముందుకు వస్తూ,ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.



## మాజీ యుజిసి సభ్యుని సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల అధ్యాపకులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డిలోని ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన మాజీ యుజిసి సభ్యుడు ప్రొఫెసర్ శివరాజు ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ పీజీ కళాశాలకు న్యాక్ గుర్తింపు,అటానమస్ రావడానికి అప్పట్లో ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులతో సమన్వయం చేసుకుంటూ విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని కొనియాడారు. అనంతరం అధ్యాపకులు, అలుమ్ని సభ్యులతో ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.కిష్టయ్య, డా.రాజగంబీర్, డా.సుధాకర్, అలుమ్ని సభ్యులు డా.రాహుల్ కుమార్,డా.సంతోష్ గౌడ్, డా.సత్యంలు పాల్గొన్నారు.

## బాల్కొండ మండల కేంద్రంలో మురికి కాలువల దుస్థితి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని నడుమ గల్లీ మురికి కాలువలలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుందని, దోమల బెదడ ఎక్కువైందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి డ్రైనేజీ అధ్వానంగా తయారైందని కాలనీవాసులు వాపోయారు. అధికారులు స్పందించి మురికి కాల్వను శుభ్రం చేయాలని వారు కోరారు.

# లిసాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులదే బాధ్యత

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టీకరణ**
**- అలసత్వాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఎక్కడైనా సాగు నీటి సమస్య ఉత్పన్నమైతే, సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. విధుల పట్ల అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తూ సాగునీటి సరఫరాను సక్రమంగా పర్యవేక్షించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బోధన్ పట్టణంలోని నీటిపారుదల శాఖ అతిథి గృహంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి కలెక్టర్ శనివారం ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ ప్రాజెక్టులు, చెరువులు, కాల్వల కింద ఆయకట్టు కలిగిన పంటల పరిస్థితి, అందుబాటులో ఉన్న సాగునీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. గతేడాదితో పోలిస్తే ప్రధాన జలాశయాలైన శ్రీరాంసాగర్, నిజాంసాగర్ లతో పాటు చెరువులలో నీటి నిల్వలు ఈసారి ఒకింత ఎక్కువ మొత్తంలోనే అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా పంటలకు సాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నీటి లభ్యత సరిపడా ఉన్నందున సాగు జలాల పంపిణీని పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని, ఎగువ ప్రాంతాలలో నీటి చౌర్యం జరుగకుండా నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఈ విషయంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. ఎక్కడైనా నీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉంటే, ముందస్తుగానే గుర్తించి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. సమస్య ఏర్పడిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా సాగునీటి కోసం రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉత్పన్నం కాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం పంటలకు సాగు నీటి ఆవశ్యకత ఉంటుందని, వచ్చే నెలన్నర రోజుల పాటు సాగునీటి పంపిణీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సాగునీటి పంపిణీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ సీ.ఈ లకు సూచించారు. సాగు జలాల పంపిణీ రైతులతో, పంటల సాగు అంశాలతో ముడిపడి ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ తేలికగా తీసుకోకూడదని అన్నారు. జిల్లాలో తాగునీటి సమస్య సైతం నెలకొనకుండా అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని సూచించారు.



ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గత సీజన్లతో పోలిస్తే ఈసారి ఎరువులకు పెద్ద ఎత్తున డిమాండ్ నెలకొని ఉందన్నారు. గతేడాది రబీలో 63 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగించగా, ఈసారి 77 వేల మెట్రిక్ టన్నులకు ఎరువుల డిమాండ్ పెరిగిందని వివరించారు. దీని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని రైతాంగం అవసరాలకు సరిపడా ఎరువుల స్టాక్ ను ముందుగానే తెప్పించుకుని, అన్ని ప్రాంతాల రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

**- పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి**

ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకున్న దృష్ట్యా పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతో పాటు ఇతర సంస్థల నుండి రావాల్సిన ఆస్తి పన్నును ఆర్థిక సంవంత్సరం ముగిసేలోపు నూటికి నూరు శాతం వసూలు చేసేలా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పెద్ద మొత్తంలో పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉన్న వారికి నోటీసులు జారీ చేయాలని, అయినప్పటికీ స్పందించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సాంకేతికత సహాయంతో ఆస్తి పన్నును పక్కాగా లెక్కిస్తూ, నూటికి నూరు శాతం వసూలయ్యేలా చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

**- ఇంచార్జీ పోలీస్ కమీషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్ఠించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువ శబ్దంతో డి.జే లను ఏర్పాటు చేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యం తో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జేల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు, సౌండ్ సిస్టమ్లు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి. 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ గారి అనుమతి తీసుకోవాలి.మాల్స్, సినిమా ధియేటర్స్, హెూటల్స్ ఎగ్జిబిషన్, బిజనెస్ ప్రదేశాల వద్ద ప్రజలకోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి.



డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపధ్యంలో నియంత్రణ చర్యలు తీసుకో-వడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయో జనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలిలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనాధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చేముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.నిజామాబాద్ జిల్లాలో " ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి ధియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినయోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశా లు జారీచేయడం జరిగింది.

**- ముఖ్యగమనిక**

పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి, నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు /ఎస్.ఐ,లకు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్., అధికార ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది: 01-03-2025 నుండి 15-03-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# ఎల్ ఆర్ ఎస్ సందేహాల కోసం

**- కలెక్టరేట్ లో సహాయక కేంద్రం ఏర్పాటు**
**- జిల్లా కలెక్టర్**

**సూర్య మోపాల్**

ఎల్ ఆర్ ఎస్ కోసం ధర దరఖాస్తూ చేసుకునే వారికి సందేహాల కోసం కలెక్టరేట్ లో సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ తెలిపారు. కార్యాలయ వేళల్లో 08462-220183.నెంబర్ కు సంప్రదించాలని చేప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వాహంచిన తర్వాత కలెక్టర్ మాట్లాడారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆ ర్మూర్,భీంగల్, పురపాలక సంఘాల్లో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని కమిషనర్లను ఆదేశించారు. 2020 ఆగస్టు 26 తేదీలోపు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులకు మాత్రమే ఇది వరకు క్రమబద్దీకరణ కు అవకాశం ఉండేదని ప్రస్తుతం ఆ గడువు ప్రభుత్వం ఎత్తి వేస్తూ కొత్తగా దరఖాస్తూ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించిదని మార్చ్ 31వ తేది లోపు దరఖాస్తూ చేసుకునే వారికి 25 శాతం రిబేట్ సౌకర్యం కల్పించిదని తెలిపారు. కావున నిజామాబాద్ జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు.

## చదువుతోపాటు విద్యార్థులకు ఫిజికల్ యాక్టివిటీస్ ముఖ్యం

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సన్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



చదువుతో పాటు విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం 6 గంటలకు యోగా చేస్తున్న విద్యార్థులతో పాటు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులకు యోగా, వివిధ గేమ్స్ ఆడించాలని సూచించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పలువురు విద్యార్థులకు ఐఐటి ఆన్లైన్ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులతో మాట్లాడారు. ఆన్లైన్ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఐఐటి లో సీటు సాధించాలని అన్నారు. కలెక్టర్ తో పాటు ప్రిన్సిపాల్ రఘుయున్నారు.

**- పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్**

బిక్కునూర్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, ప్రతీ రోజూ గ్రామంలోని చెత్తను సేకరించాలని, అదేవిధంగా ఇంటింటి చెత్తను తడి పొడి విడివిడిగా సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ముఖ్యంగా జాతీయ రహదారి వెంబడి ఉన్న డాబా హెూటల్ వద్ద చెత్తను తొలగించాలని తెలిపారు. పల్లె ప్రకృతి వనం ను పరిశీలించి వేసవి దృష్ట్యా చెట్లకు నీళ్ళు పొయాలని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రకటన ఉన్న చెట్లకు కలెక్టర్ నీళ్ళు పోశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీఓ రాజ్ కిరణ్ రెడ్డి పాల్గొన్నారు. కార్యాలయానికి మాజీ జెడ్పిటిసి ని తీసుకెళ్లి ఎస్సై శ్రావణ్ కుమార్ కు శాలువాతో సన్మానించారు.

# వరుస దొంగతనాలు చేస్తున్న మహిళను పట్టుకున్న పోలీసులు

**సూర్య బిచ్కుంద**




బిచ్కుంద బస్ స్టాప్ నుండి వరుసగా మహిళల మెడలో నుంచి బంగారు గుండ్లు దొంగతనం చేస్తున్న మహిళను శనివారం ఉదయం బిచ్కుంద బస్ స్టాప్ నందు పట్టుకోవడం జరిగిందని బిచ్కుంద సీఐ జగడం నరేష్ పేర్కొన్నారు.ఆమె పేరు శాంతాబాయి మధుకర్ కాంబ్లే నివాసం కమల్ నగర్ తాలూకా ఔరద్ కర్ణాటక స్టేట్ అను ఆమె బిచ్కుంద బస్ స్టాప్ కు వచ్చి రద్దీగా ఉన్న బస్సు వద్దకు వెళ్లి ప్యాసింజర్లతో కలిసి ఎక్కుతున్నట్టుగా బస్సు ఎక్కుతూ మహిళ మెడలో ఉన్న బంగారు గుండ్లను తెంచుకొని ఆ బస్సు ఎక్కకుండా తిరిగి అక్కడి నుంచి ఆటో స్టాండ్ కి వెళ్లి ఆటో ఎక్కి జుక్కల్ చౌరస్తా నుండి ఆనేగావ్ మీదుగా కమల్ నగర్ కు చేరుకునేది బిచ్కుంద బస్ స్టాప్ నుండి ఇప్పటివరకు వరుసగా గోడమీది సాయవ్వ,గాండ్ల సాయవ్వ, దోమటి శకుంతల సాయవ్వ,వారి మెడలో నుండి మొత్తం 5 తులాలు బంగారు గుండ్లను వారి మెడలో నుండి తెంపుకొని దొంగలించినది ఇట్టి మహిళను పట్టుకుని నాలుగు కేసులలో దొంగలించిన 5 తులాల బంగారు నగలను తిరిగి పంచుల సమక్షంలో కమల బాయి వద్దనుండి స్వాధీనం చేసుకొని మరియు కమలా బాయి అనే మహిళను జ్యుడిషరీ రిమాండ్కు పంపడం అయినది అని బిచ్కుంద సీఐ జగడం నరేష్ తెలిపారు . దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నదీమ్ ను, బిచ్కుంద పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు.

# మాదిగ అమరుల ఆశయాలకై పునరంకితమవుదాం..!

**- ఉద్యమ అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ...! - ఎక్కువ వాటా కోరుకోం తక్కువ ఇస్తే ఊరుకోం**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా పర్యవేక్షకులు - మంథని సామ్యేల్ మాదిగ - రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు**

**సూర్య ఎల్లారెడ్డి**



మార్చి 1న మాదిగ అమరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు, అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్ లలో ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఉండాలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోరుతూ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మార్చి 1న మాదిగ అమరుల సంస్మరణ దినాన్ని ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో సంవత్సరాల పాటు సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అని గుర్తు చేస్తున్నామని అన్నారు. దండోరా ఉద్యమం లో అసువులు బాసిన అమరులందరికీ వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నాం అని అన్నారు అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాట్లాడుతూ అది సుప్రీంకోర్టు తీర్పు రూపం లో అయినా చట్ట సభ (అసెంబ్లీ)తీర్మానం అయినా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి జరిపిన సుదీర్ఘ ఉద్యమ పోరాట ఫలితం, అమరుల త్యాగ ఫలితమేనని తెలిపారు.సామాజిక స్ఫూర్తి కలిగిన మాదిగ జాతి రిజర్వేషన్ల లో ఎక్కువ అవకాశాలు కోరుకోదని తక్కువ ఇస్తే ఊరుకోదని కూడా గుర్తు చేస్తున్నాను.మాదిగ జాతి మొదటి నుండి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా దక్కాల్సిందేనని అందులో భాగంగానే మాదిగలకు11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని గుర్తు చేసారు. సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు రామగల్ల శివానందం, సామిల్ మాదిగ, పోలయ్య మాదిగ, సాయిలు మాదిగ ,సీనియర్ నాయకులు మానయ్య మాదిగ, సలహాదారులు ఏళ్ల బాబు మాదిగ, అరవింద్ మాదిగ, రోడ్డ నరేష్ మాదిగ, మహేందర్ మాదిగ, యాదగిరి మాదిగ, నాగరాజు మాదిగ, కిషన్ మాదిగ, మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య మాదిగ సలహాదారులు గుంటి గారి ,రాజు మాదిగ, దేవదాస్ మాదిగ ,గంగారం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**- నందులాల్ సేవలు మరువలేనివి**

**- సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ సుజీత్ కుమార్**

**సూర్య,కామారెడ్డి ప్రతినిధి**



పోస్ట్ మాస్టర్ నందులాల్ సేవలు మరువ లేనివని కామారెడ్డి పోస్టల్ డిపార్ట్మెం ట్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ అధికారి సుజీత్ కుమార్ అన్నారు.ఆయన శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఉద్యోగి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు.కామారెడ్డి పట్టణ పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన నందులాల్ విధి నిర్వహణలో బాధ్యతగా పని చేస్తూ ప్రతి ఉద్యోగికి మనసు నొప్పివ్వకుండ ఉండేవాడన్నారు. సమయ పాలనలో ముందుండే వాడని ఉదయం 8 గంటలకు కార్యాలయానికి వచ్చి సాయంత్రం 8,9 గంటలకు అతని పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లె వాడని ఆయన సేవలను కొనియాడారు.ప్రతి ఉద్యోగి అతనిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.31 సంవత్సరాలు సుదీర్ఘకాలం పోస్టల్ డిపార్ట్ మెంట్ వివిధ హోదాల్లో విధులు నిర్వహించి సేవలందించిన నందులాల్ ను ఆయన అభినందించారు.విదినిర్వలో నందులాల్ కు సహకరించిన అతని భాగస్వామి సరళ కు అతనికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పోస్ట్ మాస్టర్ దేవిసింగ్, ఎస్పీయులు రాజేందర్ రెడ్డి, ఉపేందర్,డివోవిఐ సురేష్,రాజు,ట్రెజరర్ రాజేందర్, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్లు బలరాజ్ గౌడ్,జీలాని,అతని కుటుంబ సభ్యులు సెంట్రల్ ఎక్సైజ్ రిటైర్డ్,సిఐ ఏ రాజన్న,రిటైర్డ్ అసిస్టెంట్ ఆడిట్ అధికారి శారద,రిటైర్డ్ ఏచ్ఏం రాజయ్య,రిటైర్డ్ వ్యవసాయ అధికారి శకుంతల,రిటైర్డ్ రైల్వే టీఎక్సఆర్ రామచందర్,పోస్టల్ ఉద్యోగి సూర్యనారాయణ,కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యకు ఇంటర్మీడియట్ తొలి మెట్టు

**- నలంద కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం**

**- ఇంచార్జి ప్రిన్సిపాల్ సంగ్రామ్ నాయక్**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం నలంద కళాశాలలో ఇంటర్ విద్యార్థుల వీడ్కలు కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ సంగ్రామ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత చదువులకు ఇంటర్మీడియట్ తొలిమెట్టు అని కళాశాల అన్నారు.ప్రతి పనిలోనూ పట్టుదలతో ముందుకు నడిస్తే విజయం తానుగా సొంతమ వుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు విద్యాపరంగా ఆసక్తికరమైన అంశాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా కృషి చేయాలని, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా జీవితాన్ని మలుచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావలసింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని వారి కోరికలకు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరైన మార్గంలో పైనుంచి ఉత్తేజంతో ముందుకు కొనసా గాలని తెలియజేశారు. కళాశాల విద్య చాలా ఉన్నతమైనదని భవితరాలకు పునాది వేస్తుందని ఆదర్శప్రాయంగా కృషి చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అందుకొని మైలురాళ్లు దాటి విజయానికి నిర్వచనంగా ఉండాలని ఎటు వంటి ఒత్తిడి లేకుండా ఇంటర్ పరీక్షలు అద్భుతంగా రాసి సంచలన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి కేరింతలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భూమయ్య, రాజు, ఆదర్శ్, అనిత, రమిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దివిటీ రాజ్ దాస్ మాట్లాడుతూ సామాజిక సేవకుడు, ప్రముఖ శాస్త్రవేత్త అయిన పైడి ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని చాలా గ్రామాలతో పాటు, ఇతర నియోజకవర్గ గ్రామాలలో కూడా స్వచ్ఛందంగా త్రాగునీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందజేస్తున్న గొప్ప అపర భగీరథుడు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బెంచీలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించిన గొప్ప సేవా నిరతి కలిగిన వ్యక్తి పైడి ఎల్లారెడ్డి గారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. పైడి ఎల్లారెడ్డి నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని, ప్రజలకు సేవలు అందించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మ్యాకల హన్మండ్లు, దేవి సింగ్, గోపాల్ రెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం..

**సూర్య, నాగిరెడ్డిపేట్**




నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్ష ప్రారంభం కానున్నాయి. నెల రోజులపాటు ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ దీక్షలను చేపడతారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి 9%-%30 నిమిషాలకు మజీద్లో ప్రత్యేక ప్రార్ధన (తరావీ) నిర్వహి స్తారు. ఆదివారం ఉదయం నుంచి ఉపవాస దీక్షలు (సహరి)ప్రారంభమవుతాయి. ప్రతీ ముస్లిం ఈనెల రోజుల పాటు ఉపవాస దీక్ష పాటిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఐదు పూటల నమాజ్ చేస్తారు. నెల రోజులపాటు తరావీ 20 రకాతలు చదువుతారు. ఉదయం చేసే దానిని సహరి, సాయంత్రం 6%-%25కు ఇఫ్తారీ నిర్వహిస్తారు.అనంతరం 8%-%30 తరవీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. రంజాన్ సందర్భంగా మజీద్ల వద్ద ప్రత్యేక ప్రార్థనల చేపడతారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో పేద వారికి దానధర్మాలను నిర్వహిస్తారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు సామాగ్రి అందజేత..

**సూర్య,బీర్కూర్**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధితులకు వంట సామాగ్రి ని అందజేశారు. వివరాల్లోకి వెళితే గత రెండు రోజుల క్రితం గ్రామపంచా యతీ పారిశుద్ధ్య కార్మికుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమవడంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో వంట సామాగ్రి తో పాటు మండల పరిషత్ అధికారి భానుప్రకాశ్ 3000 రూపాయలు మరియు మేకల విట్టల్ 3000 రూపాయలను బాధితులకు అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు విజయ్, శ్రీకాంత్, కిరణ్, ఎంపీ ఓ మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

**సూర్య, రెంజల్**



రాబోయే వేసవికాలంలో ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ సూచించారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే వేసవికాలంలో అన్ని గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి కూలీల సంఖ్యను మరింతగా పెంచి,వారికి పని కల్పించేందుకై చర్యలను చేపట్టాలని అన్నారు. కూలీల పనికి తగిన వేతనం చెల్లించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఫీ హైమద్, ఈజీఎస్ ఏపిఓ రమణ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు ఉన్నారు.

## 'పల్లె ప్రకృతి వనం..కళా విహీనం'

**సూర్య, మాక్లూర్**

సూర్య ఎఫెక్ట్



మండలంలోని చిక్లీ గ్రామంలో 'పల్లె ప్రకృతి వనం..కళా విహీనం' అనే శీర్షిక పేరిట ప్రచురితమైన సూర్య కథనానికి అధికారులు స్పందించారు. ఓపీడీవో లక్ష్మారెడ్డి పల్లె ప్రకృతి వనంలో ఎండిపోయిన మొక్కలను పరిశీలించారు.మొక్కలకు నీళ్లు పట్టకపోవడం వల్లే ఎండిపోయాయని కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటించాలని ఆదేశించారు.ఎండలు ముదిరినందున చెట్లు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు ఉన్న వారు ఆస్తి పన్ను చెల్లించాలి

**- మున్సిపల్ కమిషనర్**

**సూర్య, మోపాల్**



నిజామాబాద్ కార్పొరేషన్ పరిధి లో బకాయిలు ఉన్న వారు ఆస్తి పన్ను క్రమం తప్పకుండ చెల్లించాలని కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో పెండింగ్ లో ఉన్న బకాయిల వసూల్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఇందులో భాగంగా పలు దుకాణాల యజమానులు సుమారు రూ. 30 లక్షలు ఆస్తి పన్ను చెల్లించారు. అంతకు ముందు హోటల్ స్వాగత్ లో ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, ఆర్ ఐ లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.